# రక్తదానం మహాదానం

## స్నేహశీలి నాగేశ్వరరావు
## ప్రముఖ వైద్యులు,జనసేన నాయకులు డాక్టర్ దానేటి శ్రీధర్
## అన్నపూర్ణ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో రక్తదానం



శ్రీకాకుళం(విజయ సారథి): సాహుకారి అన్నపూర్ణమ్మ వర్ధంతి సందర్భంగా ఆమె కుమారుడు సాహుకారి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో రెడ్‌క్రాస్ భవనంలో రక్తదాన శిబిరాన్ని సోమవారం నిర్వహించారు. ముందుగా అన్నపూర్ణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ప్రముఖ వైద్యులు, జనసేన నాయకులు డాక్టర్ దానేటి శ్రీధర్ మాట్లాడుతూ సాహుకారి నాగేశ్వరరావు స్నేహశీలి అని, తన తల్లి జయంతి రోజున ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. ప్రతీ ఒక్కరూ తల్లిదండ్రుల పట్ల గౌరవభావంతో మెలగాలని సూచించారు. ఈ రోజు అన్నదానం, పండ్లు పంపిణీ, ట్రాఫిక్ కానిస్టేబుళ్లకు కళ్లద్దాలు పంపిణీ తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, భవిష్యత్‌లో అన్నపూర్ణమ్మ చారిటబుల్ ట్రస్టు ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ అన్వేష్, స్వాతి, పోలుమహంతి ఉమామహేశ్వరరావు, రాయితీ చంద్రశేఖర్, శాంతారావు, శ్రీనివాస్ పట్నాయిక్, నిక్కు అప్పన్న, బలివాడ మల్లేశ్వరరావు, పి. శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు యువత రక్తదానం చేశారు. వారికి మెమెంటోలను, రెడ్‌క్రాస్ తరపున మెడల్స్‌ను బహుకరించారు. డాక్టర్ దానేటి శ్రీధర్ ను మెమొంటోతో పాటు దుశ్శాలువతో నాగేశ్వరరావు సన్మానించారు.

# ఉపాధ్యాయుల హక్కుల కోసం 'ఓరుగల్లు డిక్లరేషన్': హర్షవర్ధన్ రెడ్డి



భద్రాద్రి కొత్తగూడెం(విజయ సారథి):ఉమ్మడి నల్గొండ-ఖమ్మం-వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి భద్రకాళి అమ్మవారి సాక్షిగా 'ఓరుగల్లు డిక్లరేషన్' ప్రకటించారు. ఉపాధ్యాయులు, ప్రభుత్వ ఉద్యోగులు, గ్రాడ్యుయేట్లు, ప్రైవేట్ ఉపాధ్యాయుల హక్కుల కోసం తాను దృఢంగా నిలబడతానని స్పష్టం చేశారు. రెండు విద్యా సంవత్సరాల లోపు ఈ హామీలు నెరవేర్చకపోతే రాజీనామా చేస్తానని ప్రకటించారు.ముఖ్య హామీలు:జీవో 317 పరిష్కారం ? స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులకు న్యాయం. సిపిఎస్ రద్దు ? సెప్టెంబర్ 1 నాటికి పాత పెన్షన్ విధానం (రాఖూ) అమలు. ఉపాధ్యాయుల పదోన్నతులు ? జూలై 2025 నుంచి జీవో 32 ప్రకారం నెలనెలా ప్రమోషన్లు.ఏకీకృత సర్వీస్ రూల్స్ ? దసరా నాటికి అమలు. ఎస్సీ/ఎస్టీ ఉపాధ్యాయుల ఉన్నత విద్యకు మద్దతు ? గతంలో రద్దయిన జీవో 342ను తిరిగి అమలు.ప్రైవేట్ ఉపాధ్యాయులకు వేతన భద్రత ? ఫీజులో 50% ఉపాధ్యాయుల వేతనంగా చెల్లింపును అమలు.మహిళా ఉపాధ్యాయులకు ప్రయోజనాలు ? చైల్డ్ కేర్ లీవ్ పరిమితులను తొలగించి, సౌకర్యం కల్పింపు.ఫిబ్రవరి 27న ఎమ్మెల్సీ ఎన్నికల్లో సీరియల్ నెంబర్ 7కు (1) మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని ఉపాధ్యాయులను, ఉద్యోగులను, గ్రాడ్యుయేట్లను హర్షవర్ధన్ రెడ్డి కోరారు.''మీ సేవకునిగా...''గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డిఉమ్మడి నల్గొండ-ఖమ్మం-వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి

# రూ. 20 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన మున్సిపల్ కమిషనర్

అమరావతి : ఓ అవినీతి అధికారి లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడిన వైనం ఆంధ్రప్రదేశ్‌లో చోటు చేసుకుంది. మన్యం జిల్లా పాలకొండ నగర పంచాయతీ కమిషనర్‌గా పనిచేస్తున్న సర్వేశ్వరరావు నగర వాసి నుంచి సోమవారం రూ. 20 వేలు లంచం తీసుకుంటుడగా పట్టుకున్నారు.జనన ధ్రువీకరణ పత్రం సరి



చేసేందుకు లంచం డిమాండ్ చేయగా బాధితుడు ఏసీబీ అధికారులకు సమాచారం అందించాడు. దీంతో ఏసీబీ అధికారులు సోమవారం వ్యూహాత్మకంగా వ్యవహరించి బాధితుడి నుంచి లంచం తీసుకుంటుండగా పట్టుకున్నారు. అనంతరం కమిషనర్‌పై కేసు నమోదు చేసి ఏసీబీ కోర్టుకు అప్పగించారు.

# ఎటిఎం చోరికి ప్రయత్నించిన దుండగలు.

## ఉలిందకొండ పోలీసులు, గ్రామ యువకుల అప్రమత్తత తో ఎటిఎం చోరి విఫలయత్నం




ఉలిందకొండ(విజయ సారథి):ఎటిఎం చోరి ప్రయత్నాన్ని భగ్నం చేసిన పోలీసులను, యువకులను అభినందించిన ... కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారు.? పోలీసులకు సహాకరించిన యువకులకు రివార్డులు అందజేసిన ... కర్నూలు డిఎస్పీ జె. బాబు ప్రసాద్. జరిగిన విషయం.కర్నూలు, కల్లూరుమండలం చిన్న టేకూరు గ్రామంలో సోమవారం తెల్లవారుజామున గుర్తు తెలియని దుండగలు టోయింగ్ వాహనంతో బ్యాంక్ ఆఫ్ బరోడా ఎటిఎం మిషన్ చోరి చేయుటకు ప్రయత్నించారు. ఎటిఎం షట్టర్ ను లాగి , లోపలున్న ఎటిఎం మిషన్ ను తాళ్ళతో లాగుకొని పోయే ప్రయత్నం జరుగుతుండగా, అక్కడే ఉన్న చిన్న టేకూరు గ్రామ యువకులు దొంగల చర్యలు గమనించి ఉలిందకొండ ఎస్సై ధనుంజయ్ కు ఫోన్ లో సమాచారం అందించారు. ఉలిందకొండ ఎస్సై ధనుంజయ్, ఓర్వకల్లు ఎస్సై సునీల్ , పోలీసులు , గ్రామ యువకులు దొంగల వెంటబడ్డారు. దీనితో దుండగలు ఎటిఎం మిషన్ ను తరలించుకుని పోయే ప్రయత్నం విరమించి టోయింగ్ వాహనం హైవే మీద వదిలేసి పారి పోయారు. ఈ విషయం తెలుసుకున్న కర్నూలు డిఎస్పీ జె. బాబు ప్రసాద్, కర్నూలు రూరల్ సిఐ చంద్రబాబు నాయుడు రాత్రికి రాత్రే ఉలిందకొండ గ్రామంలో ఎటిఎం చోరియత్నం గురించి విచారణచేసి పోలీసులకు సహాకరించిన యువకులు 1. ఎం మహేష్ 2. షేక్. ఇలియాస్ 3.దిలావర్ షేక్ అబ్దుల రెహ్మాన్ 4 .మొల్లా హనేఫ్ బాషా లను కర్నూలు డి.ఎస్.పి కార్యాలయంలో కర్నూల్ డిఎస్పి బాబు ప్రసాద్ గారు అభినందించారు. రివార్డులు అందజేశారు.

# రక్తదానం మహాదానం


## డీఆర్ ఓ ఎం వెంకటేశ్వరరావు
## స్నేహశీలి నాగేశ్వరరావు
## జనసేన నాయకులు, ప్రముఖ గైనిక్ వైద్యనిపుణులు డాక్టర్ దానేటి శ్రీధర్
## అన్నపూర్ణ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో రక్తదానం

శ్రీకాకుళంఫిబ్రవరి 24:నేటి కాలంలో రక్తదానం మహాదానంగా నిలుస్తుందని, రక్తదానం మరొకరి జీవితానికి వెలుగును ప్రసాదిస్తుందని జిల్లా రెవెన్యూ అధికారి ఎం వెంకటేశ్వరరావు అన్నారు. సాహుకారి అన్నపూర్ణమ్మ వర్ధంతి సందర్భంగా ఆమె కుమారుడు సాహుకారి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో రెడ్‌క్రాస్ భవనంలో రక్తదాన శిబిరాన్ని సోమవారం నిర్వహించారు. ముందుగా అన్నపూర్ణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదాతలు ప్రాణదాతలతో సమానమని తెలిపారు. మూడు నెలలకోసారి రక్తదానం చేయడం వల్ల సదరు వ్యక్తి ఆరోగ్యంగా ఉండడంతో పాటు ప్రమాదకర పరిస్థితుల్లో ఉన్న మరోకరికి ప్రాణదానం చేసినవారవుతారని వివరించారు. జనసేన నాయకులు, ప్రముఖ గైనిక్ వైద్య నిపుణులు డాక్టర్ దానేటి శ్రీధర్ మాట్లాడుతూ సాహుకారి నాగేశ్వరరావు స్నేహశీలి అని, తన తల్లి జయంతి రోజున ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. ప్రతీ ఒక్కరూ తల్లిదండ్రుల పట్ల గౌరవభావంతో మెలగాలని సూచించారు. ఈ రోజు అన్నదానం, పండ్లు పంపిణీ, ట్రాఫిక్ కానిస్టేబుళ్లకు కళ్లద్దాలు పంపిణీ తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, భవిష్యత్‌లో అన్నపూర్ణమ్మ చారిటబుల్ ట్రస్టు ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ అన్వేష్, స్వాతి, పోలుమహంతి ఉమామహేశ్వరరావు, రాయితీ చంద్రశేఖర్, శాంతారావు, శ్రీనివాస్ పట్నాయిక్, నిక్కు అప్పన్న, బలివాడ మల్లేశ్వరరావు, పి. శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు యువత రక్తదానం చేశారు. వారికి మెమెంటోలను, రెడ్‌క్రాస్ తరపున మెడల్స్‌ను బహుకరించారు. కార్యక్రమానికి హాజరైన అతిథులకు మెమొంటోతో పాటు దుశ్శాలువతో నాగేశ్వరరావు సన్మానించారు.

# పుష్ప పలక్లీలో విహరించిన ఆదిదంపతులు..

## శ్రీశైలంలో ఘనంగా శివరాత్రి బ్రహ్మోత్సవాలు

శ్రీశైలం : మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు శ్రీశైల క్షేత్రంలో వైభవంగా సాగుతున్నాయి. ఉత్సవాల్లో ఆరో రోజైన సోమవారం భ్రమరాంబ మల్లికార్జునస్వామి అమ్మవార్లు పుష్ప పల్లకీలో విహరించారు. అష్టాదశ శక్తిపీఠాల్లో ఆరవశక్తి పీఠమైన, ద్వాదశ జ్యోతిర్లింగాల్లో రెండోదైన శ్రీశైల మహాక్షేత్రంలో మహాశివరాత్రి బ్రహ్మోత్స వేడుకలతో ఇల కైలాసాన్ని తలపిస్తున్నది. భ్రామరి సమేతుడైన శ్రీశైలేశుడు సర్వాలంకరణ భూషితుడై పుష్ప పల్లకీలో భక్తులను అనుగ్రహించారు. ఉదయం చండీశ్వరపూజ, మండపారాధన, కలశార్చన, శివ పంచాక్షరీ, జపానుష్టానాలు, రుద్రపారాయణలు, రుద్రహోమం, చండీహోమం జరిపించినట్లు ఈవో శ్రీనివాసరావు తెలిపారు. సాయంకాలార్చనలు హోమాల అనంతరం స్వామి అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించిన వేదికపై వేంచేపు చేసి అక్కమహాదేవి అలంకార మండపంలో షోడశోపచార పూజలు నిర్వహించారు.అనంతరం వివిధ రకాలైన ఎర్రబంతి, పచ్చబంతి, చామమంతి, కనకంబరాలు, డచ్ రోస్ అశోక పత్రాల మాలలు, నందివర్ధనం, గరుడ వర్ధనం, కాగడాలు, అస్పెర్ గ్రాస్, గ్లాడియేలస్ మొదలగు పుష్పాలతో అలంకరించిన పుష్ప పల్లకీలో భ్రామరీ సమేత మల్లికార్జునుడు భక్తులను కటాక్షించారు. సాంప్రదాయ మంగళవాయిద్యాలు డప్పుచప్పుళ్లతో గంగాధర మండపం మొదలుకొని నందిమండపం వరకు, నందిమండపం నుంచి క్షేత్ర పాలకుడు బయలు వీరభద్రుడి వరకు పురవీధుల్లో ఊరేగించారు. స్వామి అమ్మవార్లకు అత్యంత సన్నిహితులైన చెంచు కళాకారుల జానపదాలు, కోలాటాలు, వివిధ రకాల విన్యాసాల సందడితో ఊరేగింపు కొనసాగింది. పుష్పపల్లకిలో విహరిస్తున్న ఆదిదంపతులను దర్శించుకున్నవారు కష్టాలను వీడి సుఖ సంతోషాలతో బాసిల్లుతారని ప్రధాన అర్చకులు తెలిపారు. శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏడో రోజు మంగళవారం భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్లకు శాస్త్రోక్త పూజలు నిర్వహించి సాయంత్రం గజవాహనంపై గ్రామోత్సవంలో భక్తులకు దర్శనమివ్వనున్నారని ఈవో తెలిపారు.నల్లమల అరణ్యంలో సుమారు 40 కిలోమీటర్ల దూరం కాలినడకన సోమవారం నంద్యాల ఎంపీ, లోక్‌సభలో టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి శ్రీశైల క్షేత్రానికి చేరుకున్నారు. ఆత్మకూరు మండలం వెంకటాపురం మీదుగా అభయారణ్యంలో పాదయాత్రతో బైర్లూటి, నాగలూటి, నెక్కంటి పెచ్చెరువు భీముని కొలను కైలాస ద్వారం మీదుగా రెండురోజుల పాదయాత్రతో మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీశైలం చేరుకొని ముందుగా సాక్షి గణపతి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం సోమవారం శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్లను ఎంపీ శబరి దర్శించుకున్నారు. ఆలయ గోపురం వద్ద ఆలయ మర్యాదలతో శ్రీశైల దేవస్థానం ఈవో ఘన స్వాగతం దర్శనం అనంతరం వేదపండితులు, అర్చకులు ఆశీర్వచనం చేసి.. శేషవస్త్రంతో సన్మానించారు.



# రాయలసీమ రైతాంగ చిరకాల స్వప్నం

## సిద్దేశ్వరం అలుగు నిర్మించాలి...
## లేనిపక్షంలో రైతాంగ పోరాటం తప్పదు..
## సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు





ఆత్మకూరు రాయలసీమ ప్రాంత రైతాంగ చిరకాల కోరిక సాగు,తాగునీరు పుష్కలంగా అందాలంటే సంగమేశ్వరం దగ్గర సిద్దేశ్వరం అలుగు నిర్మించాలని సిద్దేశ్వరం అలుగు సాధనకై అనేక పోరాటాలు నిర్వహిస్తున్నప్పటికీ పాలక ప్రభుత్వాలు పేడచెవిన పెట్టడం తగదని తక్షణమే సిద్దేశ్వరం అలుగు నిర్మాణానికి ప్రభుత్వం ప్రకటన చేయాలని లేని పక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో రైతాంగ పోరాటం తప్పదని సిపిఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు హెచ్చరించారు. సోమవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో ఆమోదించిన అధ్యక్షతన సిపిఐ సమితి సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు జిల్లా నాయకులు ఎం.రమేష్ బాబులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కృష్ణానది పై శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణానికి సర్వస్వం త్యాగం చేసిన ఈ ప్రాంత రైతాంగ ప్రజల పట్ల ప్రభుత్వాలు అవలంబిస్తున్న విధానాలు సరైనవి కావు అని అన్నారు. సమస్యల వద్ద సిద్దేశ్వరం అలుగు నిర్మిస్తే రాయలసీమ నాలుగు జిల్లాల రైతన్నలకు ప్రజలకు సాగు త్రాగు నీరందుతుందన్నారు.. జాతీయ రహదారిలో భాగంగా సంగమేశ్వరం వద్ద తీగల వంతెన కింద భాగంలో అలుగు నిర్మాణానికి ప్రభుత్వం నిధులు కేటాయించాలన్నారు. గతంలో సిద్దేశ్వరం అలుగు కావాలని పోరాడిన వారు నేడు అధికారంలో ఉన్నారని అడగడానికి ఏమైంది అని వారన్నారు. రాయలసీమ రైతన్నల చిరకాల కోరిక సిద్ధం అలుగునిర్మాణమని ఆలవు నిర్మాణానికి ప్రస్తుత టిడిపి ప్రభుత్వం నాంది పలకాలని వారన్నారు లేని పక్షంలో రైతాంగాన్ని సమీకరించి పెద్ద ఎత్తున సిద్దేశ్వర మలుగు సాధనకై పోరాటాలు కొనసాగిస్తామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఐ తాలూకా కార్యదర్శి టి ప్రతాపు,అహమద్ యేసేపు,ఏఐటీయూసీ తాలూకా నాయకులు చాంద్ లల్లు, బిసన్న, సెక్షవలి మహిళా సమైక్య నాయకులు మూర్తు జాబి తదితరులు పాల్గొన్నారు.

# భళా... ఉమాజీవేశ్వరా..!

## పద్మాసనంపై కొలువుదీరిన స్పటిక లింగం
## భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకోవాలి
## జీవేశ్వరస్వామి ఆలయ కమిటీ సభ్యులు

శ్రీకాకుళంఫిబ్రవరి 24:ఉమాజీవేశ్వరస్వామి ఆలయానికి 150 ఏళ్ల చరిత్ర ఉంటుందని, భక్తితో మొక్కే వారిని ఆ జీవేశ్వరుడు అష్టైశ్వరాలు సిద్ధిస్తాడని ఉమాజీవేశ్వరస్వామి ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. నగరంలోని గోల్కొండరేవు రోడ్డులోని బోడెమ్మ కోవెల జంక్షన్‌లో ఉన్న ఉమా జీవేశ్వరస్వామి ఆలయంలలో ఈ నెల 26న శివరాత్రిని పురస్కరించుకొని ఆలయ కమిటీ సభ్యులు సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఎక్కడా లేని విధంగా పద్మాసనంపై కొలువుదీరిన స్పటిక లింగం ఇక్కడ ప్రతిష్టించారని తెలిపారు. శివుడు కింద పార్వతీదేవి పైన ఉండే ఏకైక దేవాలయంగా ఇది ప్రాచుర్యం పొందిందని వివరించారు. ప్రతీ ఏడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా శివరాత్రి మహోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్టు వివరించారు. వేకువజాము నుంచి రుద్రాభిషేకాల ు, గర్భగుడిలోకి వెళ్లి స్వామి వారి దర్శనం, రాత్రి 9 గంటల నుంచి మహారుద్రాభిషేకం, 11 గంటలకు లింగాబ



ిరణం, బియ్యంతో స్వామిని కప్పి అభిషేకం, ఊరేగింపు ఉంటుందని తెలిపారు. కావున భక్తులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని స్వామి వారిని దర్శించుకోవాలన్నారు. ఈ సమావేశంలో మాజీ కౌన్సిలర్ బుర్రా వెంకటరావు, తాలాడ రవీంద్ర, తంగుడు చంద్రశేఖర్, రాయితీ చంద్రశేఖర్, బస్వా రవి, చిత్రాల గాంధీ, లక్ష్మణ్, యాగాటి ప్రసాద్, గణగళ్ల కొర్లయ్య, అర్చకులు గంధం శ్రీనివాసరావు, గంధం వెంకటేశ్వరరావు, గంధం ఉమామహేశ్వరరావు, గంధం రామకృష్ణలు తదితరులు పాల్గొన్నారు.

PRINTED, EDITED, PUBLISHED AND OWNED BY P.VENKATESWARLU, PRINTED AT PRAVEEN OFFSET PRINTERS, OLD BUSTAND, KURNOOL-518001 AP, PUBLISHED FROM HO.NO.45/403- 10, BHAGATSING NAGAR, KURNOOL AP, Cell : 9700370499, Email : vijayasarathi2010@gmail.com